## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 228 | శుక్రవారం, మార్చి 21, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# టాలీవుడ్‌కు బెట్టింగ్ షాక్

### బెట్టింగ్ యాప్స్‌కి ప్రమోట్ చేసిన సినీ ప్రముఖులపై కేసు నమోదు

### రానా,విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి,నిధి అగర్వాల్ సహా 25మందిపై నమోదు



బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన సినీ ప్ర ముఖులపై మియాపూర్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. మియాపూర్‌కు చెందిన ఫణీంద్ర శర్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీరిపై కేసు నమోదు చేశారు. ఇది వరకే యూట్యూబర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సినీనటులు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన విషయం బయటికి వచ్చింది. వాటికి సంబంధించిన ఆధారాల తో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దగ్గుపాటి రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీ, ప్రణీతా, నిధి అగర్వాల్, అనన్యా నాగళ్ల, సిరి హన్మం తు, శ్రీముఖి, వర్షిణి సౌందరాజన్, వాసంతి కృష్ణన్, శోభ శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహ పటాన్, పాండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణుప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, శ్యామలా, తస్యతేజ్, రీతు చౌదరి, బండారు శేషాయాని సుప్రితపై మియాపూర్ పోలిసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రచారం ద్వారా యువకులు, సామాన్యులు ఎక్కువగా ఆకర్షితులై లక్షలాది రూపాయలు పోగొట్టుకుని రోడ్డుపాలయ్యారు, కొంతమంది ఆర్థికంగా చాలా నష్టపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. తమ అభిమాన నటులు తాము కూడా బెట్టింగ్ యాప్‌ల ద్వారా డబ్బులు సంపాదించామని ప్రకటనల్లో చెప్పడంతో నమ్మి లక్షలాది రూపాయలు పెట్టారు. దీంతో అమాయకుల డబ్బులు పోవడంతో ఇబ్బందులపాలయ్యారు. వీరి చేసిన ప్రకటనలపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసిన పోలీసులు వీరు చేసిన ప్రకటనల గురించి వివరాలు తెలుసుకుంటున్నారు. ఆయా సంస్థలు, నటులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్‌లపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రమోట్ చేసిన వారిపై పోలీసులు బిఎన్ఎస్, ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.


**తప్పు తెలుసుకున్నా: సినీనటుడు ప్రకాష్ రాజ్**

బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌ను తొమ్మిదేళ్ల క్రితం చేశానని, తప్పు తెలుసుకుని తర్వాత యాడ్‌ను ఆపివేయాలని సంస్థను కోరానని తెలిపారు. కానీ వాళ్లు యాడ్‌ను వేరే సంస్థలకు విక్రయించారని తెలిపారు. 2016లో యాడ్ సంస్థ తన వద్దకు వచ్చారని, చేసిన తర్వాత తప్పు అని కొద్ది నెలల్లోనే తెలుకున్నానని తెలిపారు. 2017 తన ఒప్పందాన్ని పొడిగిస్తానని అడిగితే, అంగీకరించలేదని చెప్పానని తెలిపారు. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్‌లకు యాడ్స్ చేయలేదని తెలిపారు. తన యాడ్‌ను వాడుకున్న వారికి లీగల్ నోటీసులు పంపానని తెలిపారు. వారు ప్రకటనను ఆపివేశారని, ఇప్పుడు అది బయటికి వచ్చిందని తెలిపారు. తనకు పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని, గేమింగ్ యాప్స్‌కు యువత దూరం ఉండాలని, వీటి మాయలో పడి జీవితం కోల్పోవద్దని కోరారు.

**స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు ప్రచారం చేశాడు: విజయ్ దేవరకొండ టీం**

చట్ట ప్రకారం నిర్వహిస్తున్న స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే విజయ్ దేవర కొండ ప్రచారం నిర్వహించాడని ఆయన టీం

(మిగతా 2వ పేజీలో)



# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

### అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

### ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు

### నేడు ఏపీ అసెంబ్లీలో చర్చకీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్‌ట్యాపింగ్ కేసులో హరీశ్‌కు ఊరట

హైదరాబాద్ : రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యా పింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును గురువారం హైకోర్టు కొట్టివేసింది. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుపై పంజా గుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశా రు. దర్యాప్తులో భాగంగా హరీశ్‌రావును అరెస్టు చేయవద్దంటూ గతంలో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఇక ఈ పిటిషన్‌పై ఇరు వైపుల వాదనలు ముగియడంతో హరీశ్‌రావుపై దాఖలైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- ఉ.9.30 నుంచి మ.12.30 వరకు
- 5 నిమిషాల గ్రేస్ పీరియడ్
- ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్
- ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం



# దండకారణ్యంలో యుద్ధకాండ

### బీజాపూర్ జిల్లాలో 26మంది, కాంకేర్ జిల్లాలో నలుగురు మృతి

### డిస్ట్రిక్ట్ రిజర్వుడ్ గార్డు బలి

### మరో ఘటనలో ఐఇడి పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు

### నక్సల్స్ రహిత భారత్ దిశగా ముందడుగు: అమిత్‌షా



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎ దురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఒకేరోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగా యి. ఈ ఎదురుకాల్పుల్లో బీజాపూర్ డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్ కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు. బీజాపూర్- దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో నక్సల్స్ దాగి ఉన్నట్లు

(మిగతా 2వ పేజీలో)



# గరిష్ట విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లు

### మళ్లీ కొత్త రికార్డు... తొలిసారిగా 17వేలకు మించి నమోదు

### ఎంత పెరిగినా నిరంతర సరఫరా చేస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: రాష్ట్రంలో గురువారం సాయంత్రం 4.39 గంటలకు గరిష్ట విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరుకొని కొత్త రికార్డు సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో విద్యుత్ డిమాండ్ 17వేల మెగావాట్లకు మించడం ఇదే తొలిసారి. గతేడాది సరిగ్గా

(మిగతా 2వ పేజీలో)

# వచ్చే ఏడాదిలో పాదయాత్ర చేస్తా : కేటీఆర్

### మరోసారి కేసీఆరే సీఎం

### ఎస్ఎల్‌బీసీలో విషాదం.. చేపల కూర తింటున్న మంత్రులు




సూర్యాపేట: సూర్యాపేట జిల్లా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధికారమే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. సూర్యాపేటలో గురువారం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో

(మిగతా 2వ పేజీలో)

# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ



కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం(మార్చి 21) నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు జరుగుతా యి. పరీక్ష ప్రారంభ సమయానికి మరో 5 నిమిషాలు అదనంగా అంటే ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండ గా, వారిలో 2,58,895 బాలురు, 2,50,508 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 పరీక్షా కేంద్రాలు ఏర్పా టు చేశారు. ఈ పరీక్షల కోసం 2650 మంది ఛీఫ్ సూపరిడెంటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. విద్యార్థుల కోసం 040 23230942 ఫోన్ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో విద్యార్థులు ఉదయం 8.30 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల ప్రారంభానికి ఒకటి రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాలను సందర్శించాలని సూచించించింది. అన్ని పరీక్షా కేంద్రాలలో ఛీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 144 ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరికి పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి ఉండదు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు. హాల్‌టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, పెన్ పెన్సిల్, షార్ప్‌నర్, ఎరాయిజర్, జామెట్రిక్ పరికరాలతో విద్యార్థులు పరీక్షలకు హాజరుకావచ్చు. ఈ పరీక్షలో ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకున్నారు.

**ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం**

పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదు. పరీక్ష విధుల్లో ఉండే అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్లు వాడకూడదని అధికారులు తెలిపారు. పది పరీక్ష విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డు ధరించాలి. పరీక్షల విధులు నిర్వహించే సిబ్బందిని పరీక్ష ముగిసే వరకు బయటకి వెళ్లేందుకు అనుమతించరు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని తెలిపారు.

**వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు**

పదవ తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ.కృష్ణారావు తెలిపారు. హాల్ టికెట్లను డిఇఒల ద్వారా పాఠశాలలకు పంపించామని, ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లు పొందాలని తెలిపారు. వివిధ కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు.




## బండి సంజయ్‌కు బిగ్ రిలీఫ్..
# ఆ కేసు కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్: హైకోర్టులో బండి సంజయ్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది. 2020 నవంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారం సందర్భంగా బండి సంజయ్‌పై కేసు నమోదైంది. కార్యకర్తల సమావేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లా డారంటూ కేసు నమోదైంది. సికింద్రాబాద్ మార్కెట్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. మార్కెట్ పీఎస్ పోలీసులు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు నడుస్తోంది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరఫు న్యాయవాది అన్నారు. సాక్ష్యుల వాంగ్మూలంలోనూ తేడాలున్నాయన్నారు. సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత ఫిర్యాదు చేశారన్న న్యాయవాది వివరించారు. బండి సంజయ్‌పై కేసును కొట్టేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.



## ఉక్కపోతతో ఉడికిపోతున్న
# తెలంగాణకు చల్లని కబురు!

హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతున్నాయి. భానుడి భగభగల ప్రతాపం రోజురోజుకి పెరిగిపోయి ఉక్కపోతతో జనం అల్లలాడిపోతున్నారు. ఈ తరుణంలో.. తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. ద్రోణి ప్రభావంతో రెండురోజుల పాటు వానలు కురుస్తాయని ప్రకటించింది. రాగల 48 గంటల్లో.. అంటే రేపు, ఎల్లుండి ఉత్తర, ఈశాన్య తెలంగాణ అంతటా వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తుందని తెలిపింది. కొన్ని చోట్ల వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 22వ తేదీ తర్వాత కూడా మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎండాకాలం మొదలైన కొద్దిరోజులకే ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఇటు తెలంగాణ, అటు ఏపీ మండిపడుతోంది. పలు జిల్లాల్లో ఇప్పటికే 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. వడగాల్పులతో జనం విలవిలలాడుతున్నారు.



# గాజాపై మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
## ::: నివాసాలపై దాడుల్లో 110 మంది మృతి

డెయిర్ అల్-బలాహ్: గాజాలోని పాలస్తీనియన్లకు బుధవారం రాత్రి కాళరాత్రే అయ్యింది. అంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ మరోమారు వైమానిక దాడులకు పాల్పడింది. దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా కనీసం 110 మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో గాయాలపాలయ్యారు. సరిహద్దులకు సమీపంలోని ఖాన్‌యూనిస్ నగర వెలుపల అబసన్ అల్%-% కబీర్ గ్రామంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 16 మంది చనిపోయినట్లు అక్కడున్న యూరోపియన్ ఆస్పత్రి తెలిపింది. మృతుల్లో తండ్రి, అతడి ఏడుగురు కుమారులు ఉన్నారు. వీరితోపాటు దంపతులు, వారి కుమారుడు చనిపోగా నెలల చిన్నారి, ఇద్దరు వృద్ధ దంపతులు సురక్షితంగా బయటపడ్డారు. సరిహద్దులకు సమీపంలోని బెయిట్ లహియాపై జరిగిన మరో దాడిలో 19 మంది మృత్యువాతపడ్డారని ఇండోనేసియన్ ఆస్పత్రి వివరించింది. ఇప్పటికే తీవ్రంగా ధ్వంసమైన బెయిట్ లహియాలో తాజా దాడితో పరిస్థితులు మరింత భీతావహంగా మారాయని ఆరోగ్య విభాగం తెలిపింది. రఫాలో 36 మంది చనిపోయినట్లు అక్కడి యూరోపియన్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అదేవిధంగా, ఖాన్ యూనిస్‌లో ఏడుగురు మృతి చెందినట్లు నాసర్ ఆస్పత్రి తెలిపింది. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి కోసం గాలిస్తున్నామని ఆయా ప్రాంతాలకు చెందిన స్థానికులు తెలిపారు.

# టాలీవుడ్‌కు బెట్టింగ్ షాక్

ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంపెనీకి చట్టప్రకారం అన్ని అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఏ23 అనే సంస్థకు విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారని తెలిపారు. కంపెనీతో విజయ్ ఒప్పందం గత ఏడాదే ముగిసిందని, ఇప్పుడు ఆ సంస్థతో విజయ్‌కు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఏ సంస్థకు ఆయన ప్రచార కర్తగా లేదని తెలిపారు.

**చట్టబద్ధంగా అనుమతి ఉంది: దగ్గుబాటి రానా టీం**

రానా దగ్గుబాటి స్కిల్ బేస్డ్ గేమ్ యాప్‌కు మాత్రమే ప్రమోట్ చేశారని ఆయన టీం ఓ ప్రకటనలో పేర్కొంది. చట్టబద్ధంగా అనుమతించిన వాటికే రానా ఆమోదం తెలిపారని చెప్పారు. ఒప్పందం చేసుకునే ముందు లీగల్ టీం సంస్థకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించిందని తెలిపారు. అన్ని విషయాలు పరిశీలించిన తర్వాత ప్రచారానికి ఒప్పుకున్నారని, ప్రకటన గడువు 2017లోనే ముగిసిందని తెలిపారు.

# దండకారణ్యంలో యుద్ధకాండ

నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ సం యుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మా వోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అ ధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో 26 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం వరకు ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ డీఆర్పీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ- నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇక్కడ మూడవ సంఘటనలో నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులో ఉన్న తులతులి ప్రాంతంలో ఐఈడి పేలుడుతో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

**నక్సలైట్లను మోడీ ప్రభుత్వం నిర్మూలించేస్తుంది: అమిత్ షా**

ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సలైట్లను చంపేశాక మోడీ ప్రభుత్వం నక్సల్ విముక్త దేశం వైపుకు వడివడిగా అడుగులేస్తోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గురువారం తెలిపారు. నక్సల్స్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్దయగా ముందుకు అడుగులేస్తోందని కూడా ఆయన స్పష్టం చేశారు. ఎవరైతే లొంగిపోవడం లేదో వారి విషయంలో సహించేదే లేదని అన్నారు. 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్'లో మన సైనికులు మరో విజయం సాధించారని, తాజాగా 22 మందిని వేర్వేరు ఘటనల్లో ఏరివేశారని, 18 మందిని బీజాపూర్ జిల్లాలో, నలుగురిని కంకర్ ప్రాంతంలో ఏరదివేశారని, వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సల్స్ విముక్త దేశాన్ని సాధిస్తామని షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్ పెట్టారు.

## గరిష్ట విద్యుత్ డిమాండ్
# 17,162 మెగావాట్లు

ఇదే రోజు రాష్ట్రంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 13,557 మెగావాట్లే. గతేడాది మార్చి 8న నమోదైన 15,523 మెగావాట్ల గరిష్ట డిమాండే ఈ ఏడాది ప్రారంభం వరకు అత్యధికం కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి 5న డిమాండ్ 15,752 మెగావాట్లకు పెరిగి కొత్త రికార్డు సృష్టించింది. ఆ తర్వాత రోజురోజుకు డిమాండ్ పెరుగుతూ పలుమార్లు కొత్త రికార్డులు సృష్టించింది. ప్రస్తుత నెలలో రోజువారీ గరిష్ట విద్యుత్ డిమాండ్ 16వేల మెగావాట్లకు మించి నమోదవుతోంది. ఈ నెల 18న 335.19 మిలియన్ యూనిట్ల రోజువారీ అత్యధిక విద్యుత్ వినియోగం జరిగింది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో సైతం గురువారం 11,017 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది.

**డిమాండ్ ఎంత పెరిగినా కోతల్లేని సరఫరా**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా, రెప్పపాటు కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకొచ్చిన సంస్కరణలు, రూపొందించిన ముందస్తు ప్రణాళికలతో పాటు విద్యుదుత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల బలోపేతానికి తీసుకున్న చర్యలతో ఇది సాధ్యమైందన్నారు.

**ఒక్క వినియోగదారుడికి సమస్య రావొద్దు: సందీప్‌కుమార్‌సుల్తానియా**

వేసవిలో ఏ ఒక్క వినియోగదారుడికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశించారు. విద్యుత్ సరఫరాపై గురువారం ఆయన సమీక్షించారు. జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ డిమాండ్ 30 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. గత వేసవి అనుభవాల దృష్ట్యా ఈ వేసవిలో ఓవర్ లోడ్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పలు సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచినట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో గరిష్ట డిమాండ్ 5,000 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేశామని, ఆ మేరకు సరఫరాకు సిద్ధంగా ఉన్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు.




# వచ్చే ఏడాదిలో పాదయాత్ర చేస్తా : కేటీఆర్

చిట్ చాట్ నిర్వహించారు. 'వచ్చే ఏడాది పాదయాత్ర బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడేమే లక్ష్యం. సూర్యాపేటలో జనాల్ని చూస్తుంటే పెద్ద బహిరంగ సభకే వచ్చినట్లుంది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం' అని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మరోసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో పథకాల అమలుకు సంబంధించి నిధుల కేటాయింపు లేదు.రుణమాఫీ చేశారో లేదో సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఊరికి వెళ్లి అడుగుదాం. తెలంగాణ ధనం అంతా రాహుల్, సోనియా, ప్రియాంకా గాంధీ ఖాతాలో పడుతున్నాయి.ధాన్యం దిగుమతిలో తెలంగాణలో నల్లగొండను నంబర్ వన్ చేశారు కేసీఆర్. ఎస్ఎల్‌బీసీలో విషాదం జరిగితే మంత్రులు చేపల కూర తింటున్నారు. ఓ మంత్రి నీళ్లు, వాటర్ కలిశాయని అంటున్నారు. గాడిదలను చూస్తేనే గుర్రాల విలువ తెలుస్తుంది. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు శత్రువులే. కేసీఆర్‌పై ద్వేషంతో జిల్లాలో పంటలకు నీళ్లు ఇవ్వడం లేదు. కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తీసుకొచ్చిన కరువు ఇది. చెరువులు నింపితే బోర్లు ఎందుకు ఎండిపోతాయి. రేవంత్‌కు వ్యతిరేకంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఒక్క మాట మాట్లాడదు. ఏం మాట్లాడకముందే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారు. అసెంబ్లీని గాంధీభవన్ అన్న మజ్లిస్ సభ్యులపై చర్యలు తీసుకునే దమ్ము లేదా? అని ప్రశ్నించారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు

**రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత.**

**ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి**

**నిరుద్యోగి తాళ్లపల్లి ప్రభుదేవా.**



దామరచర్ల మండలం.మార్చి 20.(జనసముద్రం న్యూస్):రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగ యువత ఇట్టి పదకానికి దరఖాస్తు చేసుకోవటంలో ఇబ్బందులు ఎదురుకుంటు న్నారని నిరుద్యోగి ప్రభుదేవా ఆందోళన వ్యక్తం చేశారు,మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రుల రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారని కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనల ప్రకారం పాత రేషన్ కార్డులో పేరు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులో పేర్లు డిలీట్ చేసుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొని వచ్చిందని ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి యువత ఈ సేవా కేంద్రాలకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసే క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకు ముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారనివెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుదేవా కోరారు.





## అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రలో పాల్గొన్న మాచర్ల ఏజెంట్లు

జనసముద్రం న్యూస్, మార్చి 20, మాచర్ల.

విజయవాడలోని ధర్నా చౌక్ లో బుధవారం జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్రలో పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన నరమాల చంద్రయ్య (గన్నవరం), బాల సైదారావు(కంభంపాడు) మరియు పలువురు అగ్రిగోల్డ్ ఏజెంట్లు వంద రూపాయలు అపరాధ రుసుం చెల్లించి పాల్గొనడం జరిగింది.



## రేషన్ కార్డు కలిగిన వారు ఈకేవైసీ నమోదు చేయించుకోవాలి: వెంకటేశ్వర్లు నాయక్.

జన సముద్రం న్యూస్, కారంపూడి మార్చి 20.

కారంపూడి మండలంలో రేషన్ కార్డు కలిగిన కార్డుదారులు అందరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ కారంపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రేషన్ కార్డు కలిగి ఉన్న కార్డుదారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటివరకు మండల పరిధిలో రేషన్ కార్డు ఈకేవైసీ నమోదు కానీ 6000కి పై గా జాబితాను సంబంధిత రేషన్ డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు.. రేషన్ డీలర్ల వద్ద ఉన్న లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసి.. ఈ కేవైసీ నమోదు చేయించుకొనని వారు త్వరితగతిన ఈ కేవైసీ సంబంధిత రేషన్ డీలర్లు వద్ద నమోదు చేయించుకోనవలసినదిగా ఆయన ఆదేశించారు. ఎవరైనా ఈ కేవైసీ చేయించుకోకపోతే.. వారి రేషన్ కార్డు తొలగిపోయే అవకాశం ఉందని తెలిపారు. అలానే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా రావని తెలియజేశారు. మండలంలో రేషన్ కార్డుకలిగి వారు ... తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు.

## నారా. దేవాన్ష్ ,పుట్టినరోజు సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ లోకేష్ బాబు అన్నసంతర్పణ కేక్ కటింగ్ వస్త్ర దానం



ముక్కావారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చ్ 21

ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు తనయుడు చిరంజీవి నారా. దేవాన్ష్, పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (ఆశ్రమం)నందు ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం. లోకేష్ బాబు బి.ఎస్సి విద్యావంతులు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మనవడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి తనయుడు నారా. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం నందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు వయోవృద్ధుల, దివ్యాంగుల, బాల బాలికల, దివ్యాంగుల, మధ్యన కేక్ కట్ చేసి అందరికీ పంచనున్నారు అనంతరం వృద్ధ మహిళలకు, వృద్ధ పురుషులకు, బాల బాలికలకు నూతన వస్త్రాలను అందజేయనున్నారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతుందని ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ , సిద్ధమ్మ వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ జడ్పీటిసి హరినాథ్ రాజుపై సర్పంచ్ ఫిర్యాదు. డీజీపీని కలిసి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ వెల్లడి.

లింగపాలెం, జనసముద్రం న్యూస్ మార్చి 20

భూముల కొనుగోలు వ్యవహారంపై లింగపాలెం జడ్పీటిసి హరినాధరాజ్ తనను మోసగించి రూ.1 కోటికి పైగా కాజేసాడంటూ లింగపాలెం మండలం ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి.రాజేష్ బాబు డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ములగలంపాడు సర్పంచ్ రాజేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఒంగోలులోని 22 ఏకి సంబంధించిన భూములను ఇప్పిస్తానంటూ జడ్పీటిసి తన వద్ద నుంచి రూ.50లక్షలు ఒకసారి, రెండోసారి రూ. 60 లక్షలు తీసుకున్నాడని తెలిపారు.డబ్బు తీసుకున్న ఈయన భూములు ఇప్పించలేదని,తిరిగి డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై డీజీపీని కలిసి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశానని సర్పంచ్ తెలిపారు. వ్యక్తిగతంగా తాను ఆర్థికంగా నష్టపోయానని సంబంధిత పోలీసు అధికారులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకంతో ఉన్నానని ఈ సందర్భంగా ఈయన విలేకరులకు తెలిపారు.డీజీపీకి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో జడ్పీటిసి కి సంబంధించిన పలు వ్యవహారాలపై ఫిర్యాదులో పేర్కొన్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ ఫిర్యాదుకు సంబంధించిన వివరాలపై డిఎస్పి రవిచంద్రన్ విలేకరులు వివరణ కోరగా సర్పంచ్ ఫిర్యాదు చేసింది వాస్తవమేనని తెలిపారు.దీనిపై దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పి పేర్కొన్నారు.





## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, మార్చి 20.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల ఐటిడిఎ స్కూల్ లో 19.3.2025 అనగా బుధవారం ఐటిడిఎ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ , నలబోతుల రవి, అలవాల రామారావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్ కు వచ్చిన సమస్యకు పరిష్కారం

జనసముద్రం న్యూస్, మార్చి 20, మాచర్ల.నాలుగు రోజుల క్రితం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమైన వెల్దుర్తిలో ప్రజాదర్బార్ నిర్వహించగా మాచర్ల పట్టణంలోని 13వ వార్డు నందు ప్రజలు తాగునీటికి పడుతున్న ఇబ్బంది పై అర్జీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించగా, మున్సిపల్ సిబ్బంది ఆ ప్రాంతంలో పాడైపోయిన మోటార్ మరమత్తు చేయించి తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు.



## గంధం బోస్ మరణంపై దర్యాప్తు కోరుతూ దళిత నాయకులు ధర్నాలు చేశారు.

జనసముద్రం న్యూస్ మార్చ్ 20 జీలుగుమిల్లి రాష్ట్ర సరిహద్దు అయిన తాటియాకుల గూడెంలో అనుమానాస్పదంగా మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గంధం బోస్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ దళిత నాయకులు ధర్నాలు నిర్వహించారు. ఈ నిరసనలు అధికారుల నిర్లక్ష్యం మరియు జవాబుదారీతనంపై ఆందోళనలను హైలైట్ చేస్తున్నాయి. బోస్ మరణం దాని చుట్టూ ఉన్న పరిస్థితుల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని నాయకులు వ్యక్తం చేశారు మరియు న్యాయం జరిగేలా సరైన దర్యాప్తు చాలా కీలకమని వారు విశ్వసిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని దళిత వర్గాల ఫిర్యాదులను పరిష్కరించాలని వారు కోరుతున్నారు, ఇలాంటి సంఘటనలు గుర్తించబడకుండా లేదా పరిష్కరించబడకుండా ఉండకూడదని నొక్కి చెబుతున్నారు. ధర్నా కొనసాగుతుండగా, ఈ కేసులో పారదర్శకత మరియు న్యాయం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతూ, సంఘం సభ్యులు మరియు మద్దతుదారులు కలిసి ర్యాలీ చేస్తున్నారు. బోస్ అకాల మరణానికి దారితీసిన సంఘటనలపై దర్యాప్తు జరపాలనే డిమాండ్లపై స్థానిక అధికారులు మరియు నిరసనకారులు చర్చలు జరుపుతున్నందున పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.





## 21,22వ వార్డుల లోని నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మార్చి 20, మాచర్ల.మాచర్ల పట్టణం లోని 21,22 వార్డులలో ప్రజల నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని మా వార్డులోని బోరు రిపేరు చేయించమని గౌరవ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి తెలియజేయగా వారి ఆదేశాల మేరకు కమిషనర్ వేణు బాబు, చైర్మన్ పోలూరి నరసింహారావు, డిఈ , ఏఈ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది గురువారం బోరింగ్ రిపేర్ చేసి నీటి సమస్య పరిష్కరించటం జరిగింది. నీటి సమస్య తీర్చినందుకు 21,22వార్డు ప్రజల తరఫున మరియు నాతరపున గౌరవ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి 21వ కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



## అంగన్వాడీలకు నవచేతన ఆదర్శీల లాశిక్షణా కార్యక్రమం

చిట్వేలి జనసముద్రం మార్చి 20 న్యూస్

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంమార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ - పండాయి బీ (నవ చేతన - ఆదర్శీల) కార్యక్రమం పై శిక్షణా తరగతులు నిర్వహించమని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు చిట్వేలి వారి ఆధ్వర్యంలో వారీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఈ రోజు మొదటి రోజు శిక్షణా తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ ఈ. నిర్మల జ్యోతి మాట్లాడుతూ 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న చిన్నారుల అభివృద్ధి ని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆటాపాటలతో విద్య నేర్పే విధానం పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు (చిట్వేల్, పెనగలూరు) మండలాల సూపర్వైజర్ లు వసుంధరమ్మ, రాజేశ్వరీ, విజయకుమారి, విశాలాక్షి, సురేఖ రాణి పాల్గొన్నారు



## 13వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి - ధన్యవాదాలు తెలిపిన వార్డు ప్రజలు

జనసముద్రంన్యూస్, మార్చి 20, మాచర్ల.

పట్టణంలోని 13వ వార్డు నందు ప్రజలు మంచి నీటికి ఇబ్బంది పడుతున్నారని వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో స్థానికులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి అర్జీ ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించి ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి, ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మంచినీటి మోటర్ ను రిపేర్ చేయించి, తాగునీటి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి తీసుకున్న చర్యలకు 13వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు.వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారంలోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి-అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (మార్చి 20) : రానున్న వేసవిలో ఏలూరు జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వేసవిలో త్రాగునీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారం రోజులలోగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని, మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కాలువలకు నీటిని నిలిపివేసే లోగా జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పురోగతిలో ఉన్న 325 పనులతో పాటు, ఇంకా ప్రారంభించని 108 పనులను కూడా దశలవారీగా చేపట్టి జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 4 లక్షల 74 వేల 978 గృహాలకు గాను, 4 లక్షల 6 వేల 14 గృహాలకు కుళాయి కనెక్షన్ అందించడం జరిగిందని, మిగిలిన గృహాలకు కూడా నిర్దేశించిన సమయంలోగా కుళాయి కనెక్షన్లు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, ఐటిడిఏ కె. రాములు నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ లు జి. త్రినాథ బాబు, పి . నాగార్జునరావు, డిపిఓ అనురాధ, ఐ సి డి ఎస్. పీడీ శారద, డిఎంహెచ్ఓ డా. మాలిని, డ్వామా పీడీ కే.వి. సుబ్బారావు, భూగర్భ జలశాఖ డిడి పి .ఎస్. విజయ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

# సాయి సాధన’ కేసు గుంటూరుకి బదిలీ




పల్నాడు జిల్లా. జన సముద్రం న్యూస్ ,మార్చి 20.నరసరావుపేట సాయి సాధన చిట్ ఫండ్స్ ఖాతాదారులు ,డిపాజిట్ దారులను భారీస్థాయిలో మోసగించినట్లు వేలూరు సుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసు గుంటూరు లోని 6 వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసును గుంటూరు 6వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టుకు బదిలీ చేయవలసిందిగా పోలీస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక 13వ అదనపు జిల్లా న్యాయస్థా నంలో పాలడుగు పుల్లారావు కుటుంబ సభ్యులు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా గుంటూరు జిల్లాప్రధాన న్యాయ స్థానానికి బదిలీ అయింది. ఈ మేరకు బుధవారం నరసరావుపేట 13వ అదనపు జిల్లా న్యాయస్థానం ఏపీపీ మల్లారెడ్డి కోర్టులో రిప్రజెం టేషన్ చేశారు. ఈ కేసులో సంస్థతో పాటు మరో ఆరుగురిని పోలీసులు నిందితులుగా పేర్కొన్నారు. పాలడుగు పుల్లారావు, ఆయన భార్య వాణిశ్రీ కుమారుడు పవన్ కుమార్, కుమార్తె శ్రీహర్షవర్ధిని, అల్లుడు ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ నూకవరపు రాజా రమేష్, నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన గాలికోటయ్యలు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు

## దళితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆర్డిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు





జనసముద్రం న్యూస్ మార్చి 20 ( పామిడి )

అనంతపురము జిల్లా పామిడి మండల పరధి లో ఉన్న గులిమికొండ్ల కొట్టాల గ్రామ పంచాయతీ నందు ఉన్న ఎస్సీ కాలనీ వాసులకు ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ కాలనీ సమీపాన ఉన్న సర్వే నంబరు 54 నందు 80 సెంట్లు కాళీ స్థలము ఉన్నందున అర్హులైన ఎస్సీ కాలని వాసులకి స్థలం కేటాయించి వారికి ఇంటిగృహాలు మంజూరు చేయవలసినదిగ కొరుచున్నాము.ఈ విశయం పలుమార్లు పామిడి మండల ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కావున దళితులైన మాకు అర్హులైన వారందరికీ గృహాలు కట్టూకొవడానికి స్థలాలు మంజూరు చేయవలసినదిగ ఆర్డీవో కీ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కావున స్థలాన్ని పరిశీలించి మాకుఇల్ల స్థలాల కేటాయించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, సురేష్ బాబు, లక్ష్మన్న, రాజశేఖర్, గణేష్, తదితరులు హాజరయ్యారు.

## బలభద్రపురం గ్రామాన్ని కాపాడండి - అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,మార్చి:20తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు ఇటీవల ఎక్కువగా క్యాన్సర్ బారిన పడటంపై శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారుఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 200 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడటం చాలా ఆందోళనకరమైన విషయమని ఏ ప్రాంతంలోను లేని విధంగా ఒకే గ్రామంలో రెండు నుండి మూడొందల మంది క్యాన్సర్ బారిన పడి ఇప్పటికి 30 మంది మరణించడం జరిగిందని.దీనికి కారణం అంతుబట్టని పరిస్దితి గత ప్రభుత్వ హయాంలో జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్దతో అప్పటి ఎమ్మెల్యే అవినీతితో నెలకొల్పిన గ్రాసిం ఇండస్ట్రీ అనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వలననే అని ఆగ్రామస్థులుఅభిప్రాయపడుతున్నారు.సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడాలాంటి దాదాపు 56 రకాల కెమికల్స్ ఆ పరిశ్రమ నుండి ఉత్పత్తి కావడం దానివలనే ఇటువంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారన్నారు.ఫ్యాక్టరీకి సంబంధించిన ముడిసరుకు , ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో ప్రయాణించడం వలన వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వస్తుంది అంతేకాక ఫ్యాక్టరీ వలన జలకాలుష్యం కూడా జరుగుతుందని అందరూ భావిస్తున్నారన్నారు అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన శ్రద్ధ అక్కడ చూపించడం లేదన్నారు.ఇంతమంది క్యాన్సర్ బారిన పడినందున ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి దీనికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని కోరారు.ప్రత్యేకంగా పర్యావరణశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని సభ ద్వారా కోరుకుంటు న్నానన్నారు





# శ్రీ కోదండ రామాలయం ప్రధమ వార్షికోత్సవం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, మార్చి: 20 తూర్పు గోదావరి బిక్కవోలు మండలం బలభద్రపురం వెలమపేటలో అత్యంత సుందరంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా వెలమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉదయం వినాయక,సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములవారికి ప్రత్యేక పూజలు జరిపి ఉదయం 5 గంటల నుండి బలభద్రపురంరాయవరం, పందలపాక, కొమరపాలెం ,సింగం పల్లి, వెలమ తిమ్మాపురం గ్రామాల భజన బృందం వారిచే దైవ నామస్మరణతో ఏకాహంనిర్వహించారు

# జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నందు చలివేంద్రాలు ఏర్పాటు

## -హాజరైన ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు





జనసముద్రం న్యూస్ మార్చి 20 ( పామిడి)

అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకుడు అహుడా చైర్మన్ టిసి.వరుణ్ సూచనల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ సూచనలు మేరకు పామిడి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీఓ ఆఫీసు నందు చలివేంద్రంలు ఏర్పాటుకు ఓపెనింగ్ కి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, ఎంపీడీవో, ఎమ్మార్వో, చేతులు మీదుగా గురువారం రోజున ప్రారంభించడం జరిగింది ఎన్ డిఏకూటమి నాయకులు, మండల కన్వీనర్ ముసల్ రెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి, కత్రిమల ప్రభాకర్, జింకల సంజీవ, బొమ్మ మోహన్,, చిలకల మధుసూదన్ రెడ్డి, బిజెపి లక్ష్మీదేవి,జనసేన పార్టీ సీనియర్ నాయకులు వడ్డే రాము వడ్డే సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు శరత్ బాబు, ప్రధాన కార్యదర్శులు షేక్షావలి, జగదీష్,లాలుస్వామి, వేణుగోపాల్, సిద్దా, రాజు, ఖాజావలి, సందీప్ కుమార్, హాజరయ్యారు.



# హుజురాబాద్‌లో ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు.

జనసముద్రం న్యూస్:(మార్చి 20)హుజురాబాద్.భాజపా నేత,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు హుజురాబాద్‌లో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు,పార్టీ నాయకులు, ఈటల అభిమానులు కేక్ కట్ చేసి హర్షధ్వనులతో సంబరాలు జరిపారు.ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పెరుక సంఘ కార్యదర్శి అంకతి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి,గంగిశెట్టి ప్రభాకర్, సబ్బని రమేష్,గంట సంపత్, బోరగాల సారయ్య,అంకతి సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయన నాయకత్వంలో బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. హుజురాబాద్‌లో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందమయంగా కొనసాగాయి.





## కరీంనగర్: వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు వాకర్ల పంపిణీ.

జనసముద్రం న్యూస్:(మార్చి 20)

కరీంనగర్.కరీంనగర్ వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు వాకర్లను పంపిణీ చేశారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వాసవియన్ స్టార్ డైమండ్ కేసి జివిఫ్ ఇరుకుల్లా రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, వాకర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని వాగ్దేవి క్లబ్ తరఫున వొజ్జల రాజమణి, గంప హరిణి నిర్వహించారు.ఈ సందర్భంగా గవర్నర్ కిషోర్ కుమార్,ఇంటర్నేషనల్ ఎన్నారై ప్రెసిడెంట్ ఆర్.సి.రాధాకృష్ణన్, జెడ్.సి ఉమాదేవి హాజరై తమ అభినందనలు తెలిపారు.సమాజ సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.వాసవి క్లబ్ ఈ తరహా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు.



# కరీంనగర్ డ్రైనేజీలో గుర్తు తెలియని మృతదేహం కలకలం

జనసముద్రం న్యూస్:(మార్చి 20) కరీంనగర్. కరీంనగర్ నగరంలోని బైపాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని నాలాలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించగా వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.పోలీసుల సమాచారం మేరకు మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండటంతో గుర్తుపట్టలేని పరిస్థితిలో ఉంది. ప్రాథమిక దర్యాప్తు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి వివరాలను గుర్తించేందుకు పోలీసులు క్షుణ్ణంగా విచారణ చేస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

## - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన డిఇవో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20 మహబూబబాద్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయంరానున్న పదవ తరగతి పరీక్షలలో మహబూబాబాద్ జిల్లాను ఫలితాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం బాధ్యులు పోరాటాలే కాకుండా విద్యార్థులను పబ్లిక్ పరీక్షలు ప్రిపేర్ చేసేందుకు టాలెంట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.. గతంలో కంటే మెరుగ్గా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మంచి ఫలితాలు తెచ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు కృషి చేస్తాయని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు వీరేందర్ వంశీ మహేష్ సురేష్ చందు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ

**రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.ముఖ్యమంత్రి పూర్తి చేశారు**

**-మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.20) జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మేడిపల్లిలోని చెంగిచెర్ల చౌరస్తా వరకు బోడుప్పల్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని



అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారని తెలిపారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మా రెడ్డి,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన



కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమత యాదవ్,బోడుప్పల్,పీర్జాదిగూడ మున్సి పల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**బిల్లకంటి సూర్యం సిపిఐఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నిజమైన స్వతంత్రం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అలుపెరగని పోరాటాలు చేసిన భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల స్ఫూర్తితో యువత ఉద్యమించాలని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శిబిల్లా కంటి సూర్యం యువతకు పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు బయ్యారం మండల కేంద్రంలో భగత్ సింగ్94వ వర్ధంతి పోస్టర్స్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం యుక్త వయసులో ఉన్న భగత్ సింగ్ లాంటి వారు అనేకమంది విప్లవ వీరులు కురిస్తంభానికి ఎక్కడ0 జరిగిందని అన్నారు తెల్ల ధరలు పోయి నల్ల ధరలు గద్దెనెకె బూటకపు స్వాతంత్రం వద్దు అంటూ గర్జించి సామ్యవాద సోషలిస్ట్ దేశం కావాలంటూ నినదించిన మహా గొప్ప వీరులని అన్నారు. కులం మతం వద్దు అంటూ సమ సమాజం కోసం కలలుగన్న మహా గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు నేడు దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తూ దేశాన్ని రక్తపాతంలోకి కేంద్ర ప్రభుత్వం నెట్టు వేస్తుందని ఆరోపించారు హిందూ ,ముస్లిం క్రిస్టియన్ల మధ్యన విభేదాలు సృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు ,దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూ వేల కోట్ల రూపాయలు అంబానీ



ఆదానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు, ఇప్పటికైనా సమాజాన్ని నిర్మించుకునే బాధ్యత యువత విద్యార్థులపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం( పివైఎల్) జిల్లా నాయకులు భతుల ధనంజయగుర్రం పూర్ణ మేకపోతుల శ్రీను నారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాముడు రమేష్, మామిండ్ల రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు.అసెంబ్లీలో 42% బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు,ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు ఏకగ్రీవంగా తీర్మానమైనందున, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పాలఅభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,గడ్డం బాల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,సీనియర్ నాయకులు ఎర్ర మనోహర్,మాజీ ఎంపిటిసి బండారి ఆగమయ్య గౌడ్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ ఎంపిటిసి వెంకటేష్



గౌడ్,మాజీ ఎంపిటిసి గూడూర్ మహిపాల్ రెడ్డి,మండల నాయకులు బెండ ప్రవీణ్,సామల వేణు,గోరుగంటి నరేష్,రోడ్డ శీను,మంగ లింగేష్,సేపుల మహేష్,సీనియర్ నాయ కులు తాళ్ల జంగయ్య గౌడ్,దయానంద్ చారి నాయకులు సోమ ముత్యాలు,కాసుల ఆంజనేయులు గౌడ్, లోకదాసు ఉప్పలయ్య,మంగ అశోక్,కాసుల సత్యనారాయణ, మండల ప్రసాద్,నారగోని మహేష్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్,సోమారం చంద్రయ్య,దండెం ప్రభాకర్,జిల్లా యువజన నాయకులు సోమ శివ,మండల మాజీ యువజన అధ్యక్షులు



పంజాల శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిఖిల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,పొట్ట శరత్,కట్ట వినోద్,కాసుల సాయి,గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్,జైన పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు,మండల నాయకులు కాసుల రఘునందన్ గౌడ్,బింగి అచ్చయ్య యాదవ్,ఓల్దాస్ వీరేశం,ఎర్రబోతు నర్సింగ రావు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి విద్య అందని ద్రాక్షేనా?

**తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ %-% విద్య, వైద్య రంగాలకు మొండిచేయి!**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఖండన**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల ఆకాంక్షలకు నీరు చల్లే విధంగా ఉందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యం కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపడం దారుణమన్నారు. నాటి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, నేటి బడ్జెట్ కేటాయింపులకు పొంతన లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు.విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్ %-% నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం.ఈ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57% నిధులు మాత్రమే కేటాయించడం విద్యను ప్రోత్సహించాలనే ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధమని బానోత్ దేవేందర్ విమర్శించారు. కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో 15% నిధులు కేటాయిస్తామన్న హామీని విస్మరించిందని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని ఘనంగా ప్రచారం చేసిన ప్రభుత్వం, అమలు విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యకు మద్దతుఈ బడ్జెట్ ప్రభుత్వ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడం కన్నా ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలకు బలంగా నిలబడేలా ఉన్నట్లు స్పష్టమవుతోందని బానోత్ దేవేందర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ విద్యా సంస్థలపై ఆధారపడాల్సి వస్తే, అవి బలహీనపడేలా నిధుల కేటాయింపు లేకుండా చేయడం





ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిందని ఆయన ఆరోపించారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి.రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో వేలాది బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నా, ఈ బడ్జెట్లో వాటి భర్తీపై ప్రభుత్వం నోమూసుకోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బానోత్ దేవేందర్ మండిపడ్డారు. ప్రతి యూనివర్సిటీకీ కనీసం వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.వైద్య రంగానికి కనీస ప్రాధాన్యత లేదు %-% నిధులు పెంచాలి.వైద్యరంగాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, స్వచ్ఛంద ఆరోగ్య సంరక్షణ మార్గాన్ని ప్రోత్సహించడమే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు సరైన నిధులు కేటాయించకుండా విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ వైద్య సేవలు బలోపేతం కావాలంటే మినిమం 15% నిధులు కేటాయించాల్సి ఉండగా, చాలా తక్కువ స్థాయిలో నిధులు మంజూరు చేయడం ప్రజావ్యతిరేక నిర్ణయమన్నారు.కొఠారి కమిషన్ సిఫారసులు అమలు చేయాలి %-% 30% నిధులు విద్య, వైద్యానికి కేటాయించాలి. విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలంటే కొఠారి కమిషన్ సిఫారసులు పాటించాల్సి వుంటుంది. రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% నిధులు విద్య, వైద్య రంగాలకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందని ద్రాక్షలుగా మారిపోయాయని బానోత్ దేవేందర్ విమర్శించారు.తక్షణమే బడ్జెట్ సవరణ చేయాలి %-% పిడిఎస్యు డిమాండ్.ఈ తీరును పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తుందని బానోత్ దేవేందర్ స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు తగిన నిధులు కేటాయించేలా తక్షణమే బడ్జెట్ను సవరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి యూనివర్సిటీకీ కనీసం వెయ్యి కోట్లు కేటాయించాలని, విద్యా రంగానికి కనీసం 20% నిధులు, వైద్య రంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు పిడిఎస్యు పిలుపు.ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులందరూ ఒక్కటై పోరాడాలని పిడిఎస్యు విద్యార్థులకు పిలుపునిచ్చింది. పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే నిధుల కేటాయింపు పెంచాలని, లేకపోతే పెద్దఎత్తున పిడిఎస్యు ఉద్యమం తప్పదని బానోత్ దేవేందర్ హెచ్చరించారు. "ప్రభుత్వ బడ్జెట్ విద్య, వైద్య రంగాలను విస్మరించకుండా, సామాన్యులకు న్యాయం చేసేలా మారాలి. లేకపోతే, నిరసనలు తీవ్రరూపం దాల్చుతాయి!" %-% బానోత్ దేవేందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.

## జనం కోసం తప్పించే జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

**-కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.20)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-శామీర్ పేట్ లోని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు,జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఘట్కేసర్ ఓఆర్ఆర్ నుంచి స్థానిక నాయకులతో కలిసి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,జన్మదిన



శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాలేరు రామోజీ,యువ మోర్చా నాయకులు విక్రాంత్ రెడ్డి,లక్ష్మణ్,నరేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, రాములు ,శ్రీధర్, రాము,భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామంలో "కరెంట్ లో వోల్టేజి" సమస్యతో పొలాలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను తీర్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుసాని రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబెపు బాలరాజు,ఏనుగు బాల్ రెడ్డి,తూపెల్లి లింగారెడ్డి,దేవదాసు,చంద్రయ్య,బెజ్జం శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## బి.సి.బిల్లు ఆమోదంపై

## ముఖ్యమంత్రి కి అభినందనలుబీసీ కులసంఘాల ఐక్యవేదిక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20 మహబూబబాద్ జిల్లా పరిధిలో బి.సి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసినందుకు బీ.సీ కుల సంఘాల ఐక్యవేదిక పక్షాన ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు, ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఐక్యవేదిక పేర్కొంటూ జిల్లా కేంద్రంలోని హస్తినాపూరి కాలనీలో నేడు ఉదయం 9:00 గంటలకు సీనియర్ అడ్వకేట్ కొండ బత్తుల యాదగిరి గారి స్వగృహం నందు ప్రెస్ మీట్ కలదు కావున జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు, ఆత్మీయులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ సకాలంలో విచ్చేసి విజయవంతం చేయగలరని కోరుచున్నాము..... ఇట్లు ........బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ కొండ బత్తుల యాదగిరి సీనియర్ అడ్వకేట్.



## తెలంగాణ రాజకీయాల్లో బక్కచిక్కిన

## పేదోడి తరపున నిలబడే మర ఫిరంగి ఈటెల రాజేందర్

**రాష్ట్ర అత్యున్నత పదవులు అధిరోహించాలి**

**-మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి 20)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-తెలంగాణ సమాజం ఎప్పుడు కూడా నిర్బంధాలు,నియంతృత్వాలకు వ్యతిరేకంగా పోరాడింది అని,అటువంటి సమాజ ధిక్కార స్వరంగా నాటి భారాసా పాలనలో ప్రజల పక్షాన పనిచేస్తూ,పాలకుడి నియంతృత్వ పోకడలను ఉద్యమ పార్టీగా చెప్పుకున్న జెండాకు తాము భాగస్వాములమే అని ప్రశ్నించిన గొంతుక మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని పేర్కొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.గురువారం రోజున ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మునీరాబాద్ లోని రాజేందర్ గృహంలో పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి గజమాలతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.భవిష్యత్ రాజకీయాల్లో ఈటల రాజేందర్,బిజెపి పార్టీలో ఈటల రాజేందర్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తెచ్చేలా పనిచేయడానికి తామంతా కాషాయ సైనికులుగా సిద్ధంగా ఉన్నామని అని ఆయన తెలిపారు.



## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్పో,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20

మహబూబాబాద్ జిల్లాలో పలు మండలాలు పర్యటించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, మండలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని,పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ విధించడం, తదితర అన్ని విషయాలు సంబంధిత తహసిల్దారులు, చీఫ్ సూపర్డెంట్స్, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు, పరీక్షలు సమయాలలో ప్రమాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు. వేసవి కాలంలో నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓ ఆర్ ఎస్, అందుబాటులో ఉండాలని సూచించారు.

# బడ్జెట్ లో రాష్ట్ర పురోగతికి పెద్దపీట వేసిన ప్రభుత్వం

## ఎం.మోతీలాల్ నాయక్

వెల్దండ,మార్చ్,21(జనసముద్రం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పురోగాభివృద్ధి కోసం ఈ బడ్జెట్లో అన్ని ప్రజారంజకగా పథకాలకు అధిక ప్రాధాన్యతను కల్పించి పెద్దపీట వేయడమే కాకుండా దేశ సగటు ఆదాయం కంటే తెలంగాణ తలసరి ఆదాయం అధికమవ్వడం హర్షణీయమని ఆయన తెలిపారు.గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలకు అనుగుణంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను రూపొందించి ఒక్కొక్కటిగా అమలు పరచి సామాన్య ప్రజలకు సంక్షేమాన్ని సార్థకం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత 10 యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్ర ప్రజాభివృద్ధి ని అస్థిరపరిచి కెసిఆర్ కుటుంబ సభ్యుల కబంధ హస్తాలలో రాష్ట్ర సంపదను కొల్లగొట్టి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని ఆయన వాపోయారు.కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతిక సూత్రాలను పాటిస్తూనే రాజ్యంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగు, బలహీన, దళిత వర్గాలలో సామాజిక, ఆర్థిక,రాజకీయ అభివృద్ధి జరగాలనే సంకల్పంతో ఎస్సి వర్గీకరణ బిల్లును ఆమోదించడంతో పాటు బీసీ కులాలకు 42% శాతం రిజ్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో చట్టానికి ఆమోదం తెలిపి అణగారిన వర్గాల ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకుందని ఆయన పేర్కొన్నారు.దళిత,బడుగు,వర్గాల ప్రజలను దళిత ముఖ్యమంత్రి పేరిట బిఆర్ఎస్ పార్టీ నయవంచన చేయడమే కాకుండా సంక్షేమ అభివృద్ధికి దూరం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి రంగం అభ్యున్నతి వైపు అడుగులు వేసే విధంగా ఈ బడ్జెట్లో అత్యధికంగా నిధులను కేటాయించిందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రైతు ఇంట్లో వ్యవసాయ పండగ జరిగే విధంగా 2005-26 ఆర్థిక బడ్జెట్ అంచనా 3,04,965 కోట్లు కాగా అందులో ఏకంగా వ్యవసాయ రంగానికి 42,439 కోట్లు,రైతు భరోసా పథకానికి 18 వేల కోట్లు మిగిలిన 24,439 కోట్లు వ్యవసాయ శాఖకు కేటాయించడం హార్షణీయమని ఆయన తెలిపారు.గత బిఆర్ఎస్ పాలన బడ్జెట్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధికంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయించిందని ఆయన



తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల లో నిరుద్యోగ యువతకు ఊతమిచ్చే దిశగా ఈ బడ్జెట్లో అధిక నిధులతో పెద్దపీట వేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజారంజకగా బడ్జెట్ ను స్వాగతించాలే తప్పా..! ప్రజా క్షేత్రంలో అడ్డగోలుగా అబద్ధాలను ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలనుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపా ధ్యక్షులు పుల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు కొడుపూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య, గోపాల్ నాయక్, వినోద్, శంకర్ నాయక్,దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు కేటాయిస్తుంది**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు**

**ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అనసూయ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనరసింహపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, లతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనరసింహాపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండా లో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురం లో రెండు కోట్ల తో వంతెన నిర్మాణం, కోట గడ్డ లో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం



అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు, ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటు న్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని, ఐ టి డి ఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు,రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు, కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల కాలేజ్లలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు, ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు,



రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉందన్నారు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, జిల్లాలోనీ తన నియోజకవర్గం లో అంతర్గత రోడ్ల, నిర్మాణం ,వంతెనల నిర్మాణం వివిధ అభివృద్ధి పనులకు సుమారు 10 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉందని, బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, మూల మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్లో గల్ఫ్ కార్మికులకు తీరని అన్యాయం

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మార్చి 20 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి నిధులను కేటాయించకపోవడం గల్ఫ్ కార్మికులకు తీవ్ర నిరాశ కలిగించిందనీ ఈ బడ్జెట్ ను తీవ్రంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర, జిల్లాల , మండలాల, దేశ శాఖా కార్యవర్గలు తీవ్రంగా ఖండిస్తున్నాయని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం నిధితోపాటు గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు.గల్ఫ్ దేశాల్లో కష్టపడి సంపాదిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న వేలాది మంది కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేక గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి, అవసరమైన నిధులను కేటాయించాలి. కానీ, తాజా బడ్జెట్లో దీనికి ప్రాధాన్యత



ఇవ్వకపోవడం దురదృష్టకరం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించినందుకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి స్వాగతం పలికిందని అన్నారు. అయితే, ఈ నిబంధనను 2023 డిసెంబర్ తర్వాత మరణించిన కుటుంబాలకు మాత్రమే పరిమితం చేయడం అన్యాయం అని వాపోయారు.గతంలో, ఎన్నో కుటుంబాలు తమ బరువైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటూ తీవ్ర సంక్షోభంలో ఉన్నాయన్న విషయం అందరికీ తెలిసిందే 2023 డిసెంబర్కి ముందు గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన తెలంగాణ కార్మికుల కుటుంబాలకు కూడా ఈ ఎక్స్గ్రేషియాను వర్తింపజేయాలని మా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడే అన్ని సంఘాలను కలుపుకుని మేము పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించి, గల్ఫ్ మృతుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని పునఃపరిశీలించి, గల్ఫ్ కార్మికుల హక్కులను పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి, గల్ఫ్(జే ఏ సి)తో కలసి పెద్ద ఎత్తున ఉద్యమం ప్రకటిస్తుందని రాష్ట్ర కార్యవర్గం తెలిపింది

## ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం యువతి యువకులు నిరుద్యోగులు కు స్వయం ఉపాధికి గొప్ప వరం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి పట్టణ 23వ వార్డులో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువకులను నిరుద్యోగులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం "రాజీవ్ యువ వికాసం పథకం" ఆన్ లైన్ చేసుకోవడం కోసం 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ అరుంధతి యూత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద మహిళా భవనంలో ప్రజల సౌకర్యార్థం ఆన్ లైన్ దరఖాస్తు కేంద్రం ఏర్పాటు చేసిన దానిని పిసిసి ప్రధానకార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ప్రారంభించి నిరుద్యోగులతో దరఖాస్తులను ఆన్ లైన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని అన్నారు రాజీవ్ వికాస పథకంతో యువకులు నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందెందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు ఒక్క లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి అట్టి రుణంపై 60% శాతం 80% సబ్సిడీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరుపి తమైంద న్నారు 23వ వార్డు ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా మాజీ కౌన్సిలర్ రేణుక ప్రదీప్ వార్డులోనే ఆన్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈరోజు నుండి ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు క్యాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లను జత చేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్లు వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ 2 రోజున మంజూరు పత్రాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న అన్నారు యువకులు నిరుద్యో గులు విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని ఉపయో గించు



కొని ఉపాధి పొందాలని అన్నారు ఈకార్యక్రమం లో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్కల సుదర్శన్ తోట మహేందర్ సాల్వేరు ఉపేందర్ పోకల నాగరాజు గోపే బాబు నిరుద్యోగులు బర్రె క్రాంతి పెంబర్తి రాజేష్ వద్దిగళ్ళ ప్రసాద్ ప్రసాద్ మంద శ్రీ వర్ధన్ గాయపాక రేవంత్ సాయి అభిరామ్ గోపేరాజు గుడెంకి ప్రమోద్ ఇటుకల మహేందర్ వరుణ్ నిఖిల్ యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.





## మంత్రి సీతక్క ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం మండలంలో 10 కోట్ల అభివృద్ధి పనులు శంకుస్థాపన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 20మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల్ కోటగడ్డ గ్రామం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క మరియు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ కోటగడ్డ నుండి బయ్యారం వేళ్ళు రహదారికి నూతనంగా 3 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభం.మొత్తం 9 కోట్ల 90 లక్షల వ్యయంతో మంత్రివర్యులు సీతక్క ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తో పాటు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , కోడగడ్డ.గ్రామకాంగ్రెస్.నాయకుడు నూతంకి మసూదన్ రావు వారి దంపతులు సులోచన. నల్లబెల్లి శ్రీనివాస్. దొంతు నరసయ్య భూతం వెంకన్న ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు వైస్ చైర్మన్ బిజ్ వెంకన్న.కావున కోటగడ్డ గ్రామ ప్రజలు కార్యకర్తలు మహిళా సంఘం లు.పెద్దఎత్తునపాల్గొన్నారు.మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనరు




## మూసి కాలువపై ఉన్న కల్వర్టును వెంటనే మరమ్మత్తులు చేయాలి -సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల నుండి రాఘవపురం వెళ్లే దారిలో మూసి కాలువ పై ఉన్న కల్వర్టును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వెంకిర్యాలలో మూసి కాలువపై గుంతలమయమై ఉన్న కల్వర్టును పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మూసి కాలువపై ఉన్న కల్వర్టు గుంతలమయమై వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ద్విచక్ర వాహనాలు ఈ గుంతలో పడిపోయి దెబ్బలు తలుగుతున్నాయని గుర్తు చేశారు.వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కల్వర్టు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్డి.ఉమర్,శాఖ కార్యదర్శి మాదారం శివ కుమార్,మేకలఆంజనేయులు,కుంభం కిరణ్,బన్నీ, బీరయ్య,మొహమ్మద్ సమ్మద్,తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఈటెల రాజేందర్ 61'వ జన్మదిన వేడుకలను జరుపుకున్న కూకట్పల్లి బిజెపి నాయకులు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 21

కూకట్ పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యాలయం నందు గురువారం నాడు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,హర్షణ పల్లి సూర్యరావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మహిళా కార్యకర్తలు తదితరులతో కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావు కేక్ కట్ చేసి రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఈటల రాజేందర్ నివాసానికి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా మోర్చ నాయకులు ,ఓబీసీ మోర్చా నాయకులు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జనగాం పాండు జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు గారి జన్మదిన వేడుకలు ఘనంగా. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు జిల్లా నాయకులు మండల నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, టౌన్ ప్రెసిడెంట్ %జా% కిరణ్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, BRS జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పండు.పుట్ట వీరేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, సిలివేరు మధు, మూలే నాగేంద్రబాబు, బాత్క అశోక్, పలేపాటి కొండల్, నాగారం సూరజ్, అజయ్, రసాలు శేఖర్, సుభాష్, లింగ స్వామి యాదవ్, వెంకటాచారి, శ్రీకాంత్, చుక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కి మాజీ ఎమ్మెల్యే పైళ్లతో కలిసి స్వాగతం పలికిన బీబీనగర్ బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–

సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి వెళ్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామ రావు (కేటీఆర్)కి కొత్తగూడెం ఎక్స్ రోడ్ వద్ద స్వాగతం పలికిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.వారితోపాటు బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మండల మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరకంటి బాలచందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అయిలయ్య,



నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,సురకంటి బాల్ రెడ్డి, సోమారం శంకర్,వాకిటి బస్వా రెడ్డి,ఆల్వా లింగారెడ్డి, మెట్టు,పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 21
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీ జే ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను మరియు రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ మరియు చైల్డ్రెన్స్ పార్క్ నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ మరియు ఫంక్షన్ హల్ బేస్మెంట్ నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్నఫంక్షన్‌లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, యాదగిరి, పోశెట్టిగౌడ్, శామ్యూల్, మహేష్, బాబు నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.20)
జనసముద్రం న్యూస్ భువనగిరి:–

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రేపటి నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు పరీక్షలు మొదలవుతాయి.ఆయా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందే హాజరు కావాలని అధికారులు సూచిస్తున్నారు.జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం చరిత్రాత్మకం

## -ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.20)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42% రిజర్వేషన్లు,మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం చరిత్రాత్మకం అని తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ,ఉద్యోగ,విద్య,ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చరిత్రాత్మకమని కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు.ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాడని కొనియాడారు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు.ఒకే రోజు రెండు చరిత్రాత్మక బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు.ప్రజల పక్షాన పనిచేస్తూ,ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు.ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు.ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

# జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా పేరు పెట్టాలని నిరసన దీక్షను జయప్రదం చేయండి

## మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 20
మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు, గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సా గౌడ్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో...జనగామ జిల్లా పేరు ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా గా నామకరణం చేయాలనీ,.

. జనగామ జిల్లా లో మర్చి 21,శుక్రవారం రోజు ఉదయం 10గంటల నుండీ సాయంత్రం 4గంటల వరకు జరిగే నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది, కావున ఈ దీక్షకు, జిల్లాలోని,రాష్ట్రంలో ఉన్న గౌడ సోదరులు, అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిస్తున్నాము,



# ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయం

## మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ - అద్దంకి రవికుమార్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మార్చ్ 20, హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది

ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేయుటకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ధన్యవాదములు తెలియచేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ..

ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు



గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంపై ఎన్నడు కేంద్రంతో చర్చలు జరపలేదని నామ మంత్రంగాఅసెంబ్లీలో తీర్మానం చేసి పంపించినదని మళ్లీ ఆ విషయం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తెలంగాణ లో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలోఎస్సీవర్గీకరణబిల్లునుఆమోదింపజేసినటు వంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికే దక్కుతుందని కొనియాడినారు. ఎస్సీ సామాజిక వర్గ కుల సంఘాలు మతతత్వ పార్టీల ఉచ్చులో పడవద్దని, మతత్వ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దళితుల పట్ల ఎటువంటి వివక్షత చూపిస్తున్నారో గమనించాలని భవిష్యత్తులో వారు దళిత ద్రోహులుగా మిగులుతారని అద్దంకి రవికుమార్ అన్నారు చట్టసభలో ఎస్సీ వర్గీకరణ చట్టానికి ఏకపక్ష ఆమోదం కొరకు మల్లు భట్టి విక్రమార్క గారు విశేష కృషి చేశారని ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# విద్యారంగానికి బడ్జెట్‌లో అరకొరా నిధుల కేటాయింపులు

- **ప్రభుత్వ బడులను కాపాడాలంటే బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి**
- **టీఎస్‌యుటీఎఫ్ డిమాండ్**

జనసముద్రం న్యూస్: మార్చ్: 20
చౌడాపూర్ : ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యాశాఖకు తీవ్ర నిరాశే మిగిలిందని టీఎస్‌యూటీఎఫ్ చౌడాపూర్ మండల అధ్యక్షుడు బి. శేఖర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మండిపడ్డారు. చౌడాపూర్ మండల కేంద్రంలోని విలేఖరులతో మాట్లాడుతూ... తాజాగా బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.23.108కోట్లు (7.57శాతం) కేటాయించడం జరిగిందని అన్నారు. అయితే కేటాయింపుల్లో మాత్రం రూ.1816 కోట్లు పెరిగినా...గత బడ్జెట్ 7.77 శాతం తో పోల్చితే...ఈ ఏడాది మొత్తం బడ్జెట్లో కేటాయింపుల శాతం 7.57 కి తగ్గిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి బడ్జెట్ లో కచ్చితంగా 15% నిధులను కేటాయిస్తామని మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నేడు ఆ మాటను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా




విఫలమైందని అన్నారు. ఓవైపు ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెపుతూనే... తీరా బడ్జెట్లో రెండు అంకెల డిజిట్ కూడా దాటలేకపోవడం ఏంటని అన్నారు.. గత ప్రభుత్వం గడిచిన దశబ్దకాలంగా విద్యారంగాన్నీ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తే..నేటి ప్రజా ప్రభుత్వం కూడా విద్యకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. విద్యకు అధిక నిధులు ఇవ్వడం అనేది రేపటి సమాజానికి పెట్టుబడిగా భావించాలి తప్ప ఖర్చుగా చూడొద్దని తెలిపారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలంటే బడ్జెట్ లో 15% నిధులు కేటాయించేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు..అలాగే ప్రభుత్వ బడుల్లో చదివే 16లక్షల మంది బడుగు, బలహీన పేద వర్గాల పిల్లల అభివృద్ధి ని గాలికొదిలేసి.. రెసిడెన్సీయల్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీయల్ పేర్లతో గురుకుల విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని అన్నారు..

మరో పక్క .. ఉద్యోగులకు చెలించాల్సిన నాలుగు పెండింగ్ డీఏ లు, పీఆర్సీ –2023 అమలు, 317 బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం ఎందుకు

తాత్సారం చేస్తుందని ప్రశ్నించారు. న్యాయ పరంగా రావాల్సిన పెండింగ్ బిల్లులు అడిగితే..నెల నెలా చెల్లిస్తున్న వేతనాలకే అధిక మొత్తం ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించడం జరుగుతుందని పెండింగ్ బిల్లులు ప్రస్తుతం అడగొద్దని స్వయానా ముఖ్యమంత్రి అనడం తీవ్ర నిరాశకు గురి చేస్తోందని అన్నారు.. వేతనాలు ప్రణాళిక వ్యయంలో భాగమని వాటికీ , పెండింగ్ బకాయిలకు ముడి పెట్టొద్దని అన్నారు..ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# పేదోడి సొంతింటి కళ ప్రజా ప్రభుత్వ హయంలోనే సాధ్యం

- **ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన**
- **శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చ్ 20
: ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో 126 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి,పేదోడి కళ్ళలో ఆనందాన్ని




నిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో పేదల న్యాయం జరగనుందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మరియు పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- **పీర్జాదిగూడ,బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ లలో ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ**
- **ముఖ్యఅతిథులుగా హాజరైన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.20)
జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మేడిపల్లి లోని చెంగిచెర్ల చౌరస్తా వరకు బోడుప్పల్ మరియు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పార్టీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని,బీసీల హక్కులను రక్షించడం కోసం బీసీ రిజర్వేషన్ల బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ఎస్సీ సామాజిక వర్గాలలోని అన్ని ఉపవర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేశామని పేర్కొన్నారు.




అదనంగా,కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక హామీలను అమలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలసమస్యలనుపరిష్కరించడంకోసం నిస్వార్థంగా పనిచేస్తుందని చెప్పారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో కూడా పార్టీని అండగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో పీర్జాదిగూడ,బోడుప్పల్ మున్సిపల్



కార్పొరేషన్ల మాజీ మేయర్లు అమర్ సింగ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,జంటకార్పొరేషన్లమాజీ కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జ్ లు,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు పాల్గొని
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తాం. ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్.

మార్చి 20 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయినిపల్లి,నుండి PK మల్లేపల్లి, వరకు అదేవిధంగా మోదుగుల మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు మరియు తక్కళ్ళపల్లి గ్రామం నుండి మోదుగుల మల్లేపల్లి వరకు 4కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ కి పలు గ్రామల నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోఅభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు.
రాష్ట్రంలోపాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి



గురైనఅనేకగ్రామాలుకాంగ్రెస్‌పాలనలోక్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.
అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రందేశానికే దిక్సూచిగా మారిందన్నారు.
గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామప్రజలందరికీచేరేవిధంగాకృషిచేస్తామన్నారు.



ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు,జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు,మాజి జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో చైర్మన్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ శాఖవిభాగంఅధ్యక్షులురాలుతదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఆస్తి పన్నులను చెల్లించిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి:-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి. 20)జనసముద్రం న్యూస్
బీబీనగర్ లో స్వంత ఇండ్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయని గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు పై అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గతంలో జిల్లా కలెక్టర్ కు కలెక్టరేట్ లో మరియు పంచాయతీరాజ్ కమిషనర్ కు గురువారం రోజున జిమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత ఆరు మాసాలనుండిసిపిఎంనాయకత్వం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆఫీస్ నుండి జిల్లా పంచాయతీ అధికారి ఆఫీస్ వరకు ఆఫీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగి మాట్లాడినా బీబీనగర్ లోని ఇందిరమ్మకాలనీ,
లెప్రసీకాలనీ,రంగాపురం,బీబీనగర్ లో స్వంత ఇండ్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్నులను చెల్లిస్తున్నప్పటికీ వారి వివరాలను రివిజన్ రికార్డులో (ఆఫ్ లైన్) నమోదు చేస్తున్నారు తప్ప,ఆన్లైన్లో నమోదు చేయట్లేదన్నారు. ఇట్టి విషయంపై ఆరు నెలల క్రితమే గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. ఇట్టి సమస్యను మండల పంచాయతీ అధికారి,డివిజనల్ పంచాయతీ అధికారి,జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి కిందికి మండల పంచాయతీ అధికారికి వీటి



వివరాలను నివేదించాలని కోరగా మండల పంచాయతీ అధికారి సమర్పించిన నివేదికలో ఇందిరమ్మ కాలనీ ప్రభుత్వ స్థలాలని,రంగాపురం కాలనీ భూదాన భూములని వీటిని భవిష్యత్తులో అమ్ముకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారన్నారు.
దీనిపై జిల్లా పంచాయతీ అధికారిని వివరణ అడగగా రెవెన్యూ వాళ్లకు రాశాము. ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల పట్టాలు ఎంతమందికి ఉన్నాయో లిస్ట్ కావాలని పంపాము రిపోర్ట్ వచ్చిన తర్వాత ఏం చేయాలనేది చెప్తామన్నారు. బుధవారం రోజున జిల్లా పంచాయతీ అధికారిని సంప్రదించగా మీరు ఎక్కడ ఫిర్యాదు చేస్తారో చేయండి ప్రభుత్వ స్థలాల్లో,భూదాన భూముల్లో ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయమని తేల్చి చెప్పారు. గత్యంతరం లేకనే జిల్లా కలెక్టర్ కు,పంచాయతీరాజ్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు.
దీనిపై జిల్లా కలెక్టర్,పంచాయతీరాజ్ కమిషనర్లు వెంటనే స్పందించి ఇట్టి సమస్యను పరిష్కరించాలని అన్నారు. పంచాయతీరాజ్ చట్టం తెలంగాణ రాష్ట్రమంతా ఒక విధంగా బీబీనగర్ లో ఒక విధంగాఅమలుచేయటంఏమిటని ప్రశ్నించారు.
గ్రామపంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడుతూ,విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అదే ఇందిరమ్మ కాలనీ పక్కనే ఉన్న విజిపి ప్రైవేటు వెంచర్ లో ఖాళీ ప్లాట్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి రిజిస్ట్రేషన్లుచేయించుకునేందుకుసహకరించారన్నారు. వీటి వివరాలను ఆన్లైన్లో కూడా నమోదు చేశారని తెలిపారు. పేదలు,సామాన్యులఇండ్లపట్లఅధికారులకు ఎందుకింత వివక్ష అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ,అవినీతికిపాల్పడినసంబంధితగ్రామపంచాయతీ అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లించిన వారి వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పార్టీ ఆధ్వర్యంలో చేసేటువంటి పోరాటాలకు పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో కోమటిరెడ్డి చంద్రారెడ్డితో పాటు సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,ఆకుల రమేష్ లు పాల్గొన్నారు.

# పీకే మల్లెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో త్రాగునీటి సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలి:ఎమ్మెల్యే బాలు నాయక్...

మార్చ్ 20 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మంచినీటి సమస్య నెలకొని ఉందని గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా గ్రామానికి విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు పాఠశాల సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రులు వారి దృష్టికి తీసుకువెళ్లారు.
ఎమ్మెల్యేవెంటనేస్పందించిపాఠశాలలోనిసమస్యలనువిద్యార్థులనువిద్యార్థులు తల్లిదండ్రులను వంటవారిని, ప్రధానోపాధ్యారాలనుఅడిగితెలుసుకున్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా భోజనం సరిగా , కూరలు మంచిగా పెడుతున్నారా లేదాఅంటూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మంచినీటి సమస్యను పూర్తి చేయాలని



ఆర్డబ్ల్యూఎస్అధికారులకు కృష్ణ వాటర్ అధికారులను ఆదేశించారు. పాఠశాల వంటగది లేక ఎండలోనే వంటలుచేయాల్సిన పరిస్థితి నెలకొనదని వంటవారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత పిఆర్ఏని పిలిపించి త్వరితగతిన వంటగదిని కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. లక్ష్మి,మధ్యాహ్న భోజన చేసే వంట సిబ్బంది ఎంపీడీవో సుజాత, తాసిల్దార్



రామకాంత్ శర్మ, పంచాయతీరాజ్ ఏ ఈ వినయ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ మురళీకృష్ణ, మాల మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణంపిఎస్ఎస్‌చైర్మన్‌లింగంపల్లివెంకటయ్య, పలుశాఖలఅధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శి, విద్యార్థులతల్లిదండ్రులుతదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

మార్చ్ 20 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
కన్నుల పండుగ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేలాదిమంది భక్తులు నడుమ శ్రీ వెంకటేశ్వర నగర్ మాల్ లో ని నిర్వహించారు. గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలోభాగంగాగురువారంశ్రీలక్ష్మీనరసింహ స్వామికల్యాణ మహోత్సవం వేదమంత్రోచ్చరణలతో కన్నుల పండుగ నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామివారి తరఫున కొంతమంది భక్తులు, అమ్మవారి తరఫున కొంతమంది భక్తులు, పాల్గొని స్వామివారికితలంబ్రాలను నూతన పట్టు వస్త్రాలు,అందజేశారు.
ఈసందర్భంగాస్వామివారికితులాభారం గావించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరైస్వామివారికళ్యాణమహోత్సవంకార్యక్రమం లో పాల్గొన్నారు. సాక్షాత్ శ్రీ యాదగిరిగుట్ట



లక్ష్మీనరసింహస్వామి విచ్చేసి కళ్యాణం జరిపించు కున్నట్లుగా భక్తులను ఈ కళ్యాణ మహోత్సవం ఎంతగానో ఆకట్టుకుంది.
ఈ సందర్భంగా ఆలపించిన భక్తి పాటలుఎంతగానో ఆకట్టుకున్నాయి. తమిళనాడులోని వారాయిని అమ్మవారి దివ్య క్షేత్రంలో జరిగిన విధంగా వేద పండితులుస్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులు స్వామి వారికి కట్న కానుకలు అందజేశారు.
ఈ సందర్భంగా పూల బంతులతో కళ్యాణం పై కూర్చున్న భక్తులు ఆటలాడారు. అనంతరం నారికేలాలను వేలం పాట పాడి స్వీకరించారు. ఈ కళ్యాణమహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులుఅన్నప్రసాదకార్యక్రమాన్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలోవేలాదిమంది భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్ ఊరేలక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు మద్దెలకృష్ణగౌడ్‌కోడిదూటజంగయ్య,ఆంజనేయులు, చారి, గ్రామ పెద్దలు వేద పండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి(జనసముద్రం న్యూస్)
గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవ ఆమోదం తెలపడంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు గురువారం రోజున చొప్పదండి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ తడగొండ శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకురాలు గజ్జల రాజేశ్వరి మాదిగ, చొప్పదండి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిపెల్లి నరేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు చిలుక దేవయ్య మాదిగ, చొప్పదండి మండల కళాకారుల అధ్యక్షులు మేకల



అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్:నడిమింటి శ్రీనివాస్.

## –బీసీ రిజర్వేషన్ ను 42 శాతం అమలుచేసిన సీఎం రేవంత్ కి ధన్యవాదాలు :–గోపి రజక



జనసముద్రం న్యూస్:(మార్చి 20)హుజురాబాద్.
రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బుద్ధ భవన్‌లో గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు బుద్దారం శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...
భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రజకుల స్థితిగతులపై చలించి 1984లో 56/1984 ఆర్డినెన్సును జారీ చేసి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సంకల్పించారని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు రాష్ట్ర రజక సమాజం ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తుందని తెలంగాణ రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు గోపి రజక తెలిపారు.
రాహుల్ గాంధీ ప్రచారంలో,2016లో రేవంత్ రెడ్డి అసెంబ్లీలో,యువగళం పాదయాత్రలో చంద్రబాబు నాయుడు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ%–%వీరందరూ ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చారని ఈ మాటలను నిలబెట్టుకోవాలని శ్రీనివాస్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే వృత్తి నిర్వహిస్తున్న ధోబీ కులానికి భిన్న రిజర్వేషన్లు ఉండటం ఆర్థిక,రాజకీయ,సామాజిక అసమానతలకు దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు కేతూరి శివన్న,జిల్లా యూత్ సంయుక్త కార్యదర్శి చిహెచ్ మనోహర్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మదెలయ్య నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దందా చేస్తే జైలుకే

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్


మార్చ్ 20 (జనసముద్రం న్యూస్ చింతపల్లి).
రేషన్ బియ్యం తో ఎవరు దందా చేసినా జైలు కు పంపడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. గురువారం నాడు ఆయన చింత పల్లి మండలం కుర్మేడు,వింజమూరు ల్లో చౌక ధరల దుకాణాల ను,కిరాణా దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..
లబ్ధి దారుల వద్ద అధిక ధరకు రేషన్ కొని అత్యధిక ధరకుకొందరు వ్యక్తులు రేషన్ బియ్యం అమ్ముతున్నారని, వారు ఎంతటి వారైనా జైలు కు పంపడం ఖాయం అని రఘునందన్ హెచ్చరించారు. వింజమూరు లో కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల వారికి రేషన్ బియ్యం కొనవద్దని హెచ్చరించారు. రేషన్



బియ్యం గా అనుమానిచదగ్గ స్టాక్ ఉన్న ఓ ఇంటికి తాళం వేశారు. గ్రామం లో ఎవరూ రేషన్ బియ్యం అమ్మవద్దు, కొనవద్దు అని చాటింపు వేయించాలని గ్రామ కార్యదర్శికి సూచించారు.

# కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం

**- బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం**
**- పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు**



వీపనగండ్ల మండలం మార్చ్ 20 జనసముద్రం న్యూస్ :
ఎన్నో దశాబ్దాల కాలం నుంచి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో అంచవేతకు గురైన బీసీల లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపడం తెలంగాణ రాష్ట్ర బీసీలకు ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు గతంలో పరిపాలించిన టిడిపి, టిఆర్ఎస్ పార్టీలో బీసీలను అణచివేతకు గురిచేశాయని ఆయన అన్నారు, గతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ ఏకంగా 42 శాతం పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగ విద్యా ఉపాధి రంగాలలో బీసీలు నష్టపోకుండా లాభపడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిందని ఇది శుభ పరిణామం అని అన్నారు, రాష్ట్రంలోని కార్పొరేషన్, పురపాలక సంఘం, గ్రామపంచాయతీ, పదవులను బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ తొందరలోనే ఈ రాష్ట్రం అమలు అవుతుందని ఆయన అన్నారు, అంతేకాక ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా కొన్ని దశాబ్దాల కాలం పాటు ఎస్సీలు అనేక పోరాటాలు చేసి 30 సంవత్సరాల పోరాట ఫలితాన్ని ఈ రోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నల్లమల్ల పులిబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా సభ్యుల ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు, తెలంగాణలో మాదిగలు అన్ని రంగాల వెనుకబడి పోతున్నారని ఉద్యోగ రంగంలో మాదిగలు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు విభాగాలుగా చేసిందని మొదటగా ఎస్సీ లోని అత్యంత వెనుకబడ్డ 15 కులాలను గ్రూప్ 1 లో చేర్చిందని అదేవిధంగా 18 కులాలను గ్రూప్2లో మరో 26 కులాలను గ్రూప్ 3 లో చేరస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం మాదిగలలో ఆనందం వెల్లువెత్తుతుందని అన్నారు, ఈ రెండు బిల్లులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శాశ్వతంగా బీసీలు ఎస్సీలు రుణపడి ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఎంతో సాహసోపేతమైన ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తిరుగు లేదని ఆయన జోష్యం చెప్పారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136